సమష్టిగా పని చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శంకరనారాయణ, చిత్రంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, హాజరైన కౌన్సిలర్లు

నూతన పాలకవర్గానికి మంత్రి శంకరనారాయణ పిలుపు

పెనుకొండ: మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సమష్టిగా పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం చైర్మన్ ఉమర్ ఫారుక్‌ఖాన్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కౌన్సిలర్లు తమ వార్డుల పరిధిలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా వీధిలైట్లు, తాగునీరు, వీధిలైట్ల సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ వెంకటరాముడు, వైస్ చైర్‌పర్సన్లు సునీల్, నందిని, కౌన్సిలర్లు సుధాకర్‌రెడ్డి, సద్దాం, తయాబ్, షహనాబీ, నాగరత్న, అంజలి, భాస్కర్‌నాయక్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు రమేష్ తదితరులు మంత్రి శంకరనారాయణకు బుధవారం వినతిపత్రం అందించారు. పెండింగ్‌లో ఉన్న హెల్త్ అలవెన్సులు, యూనిఫాం ఇవ్వాలని, నూనె, సబ్బులు, తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు చిన్న వెంకటేష్, గజేంద్ర, నరసింహులు, తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

జగన్ హయాంలోనే దళితులకు ప్రాధాన్యం

శాసన సభలో మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలోనే రాష్ట్రంలో దళితులకు రాజకీయ ప్రాధాన్యం లభించిందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. ఆయన బుధవారం శాసనసభలో దళితుల సంక్షేమంపై జరిగిన చర్చలో మాట్లాడారు. వైఎస్ జగన్ సీఎం ఆయ్యాక దళితులకు ఎంతో ప్రాధాన్యత కలిగిన పదవులు దక్కాయని తెలిపారు. శాసన మండలి చైర్మన్ పదవిని కూడా దళితులకే కేటాయించారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవుల్లో కూడా ముఖ్యమంత్రి ఎస్సీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవుల్లో కూడా ఎస్సీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఏకైక సీఎం జగన్ అని కొనియాడారు. ఎస్సీ ఉప కులాలకు కూడా న్యాయం చేశారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఎస్సీలను చంద్రబాబు అన్ని విధాలుగా మోసం చేశారని ధ్వజమెత్తారు. తన మాట వినని ఎస్సీ ఉద్యోగులపై కేసులు నమోదు చేయించిన ఘనత కూడా చంద్రబాబుదేనని విమర్శించారు. జగన్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి విషయంలో దళితులను విస్మరిస్తున్నట్లుగా టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని దళితులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

చట్టాలు తెలుసుకుని చైతన్యవంతులు కండి

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి ఏ రాధాకృష్ణమూర్తి

మడకశిరరూరల్: మహిళలు చట్టాల గురించి తెలుసుకుని చైతన్యవంతులు కావాలని మడకశిర జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎ.రాధాకృష్ణమూర్తి సూచించారు. స్త్రీ హింస నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొంటే గృహ హింస కేసులు తగ్గుతాయన్నారు. మహిళా చట్టాలు కఠినంగా ఉంటాయని, వేధింపులు, అత్యాచారాలు తదితర వాటిని మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. వివిధ చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ నరసింహమూర్తి, న్యాయవాదులు గోపి, ఉమేష్‌చంద్ర, ఐసీడీఎస్ కోఆర్డినేటర్ శ్రీవాణి, మహిళలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఉపాధి పనులపై సమీక్ష

అమరాపురం: ఉపాధి హామీ పనులపై బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఓ ఓబులేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ కింద ఏయే పనులు చేపట్టాలి, ప్రణాళిక తదితర వివరాలపై చర్చించారు. కూలీలకు జాబ్ కార్డులు మంజూరు చేయడానికి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. డిసెంబర్ మూడో తేదీలోపు ప్రతి గ్రామంలోనూ పనుల వివరాలతో పాటు కూలీల సంఖ్య, తదితర వాటిని సిద్ధం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించండి

అమరాపురం: ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని డాక్టర్ రమేష్ సూచించారు. హలుకూరు సచివాలయ ఆవరణలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి జ్వరం, దగ్గు, జలుబు, కాళ్ల నొప్పులు తదితర జబ్బులతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మరికొందరికి బీపీ, షుగర్ తదితర పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సమ్మేళనానికి తరలిరండి

రొద్దం: ఈ నెల 28న అనంతపురంలో నిర్వహించే వాల్మీకి జన జాగృతి సమ్మేళనానికి మండలంలోని వాల్మీకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. జన జాగృతి సమ్మేళనం పోస్టర్లను బుధవారం రొద్దకాంబదేవి ఆలయ ఆవరణలో విడుదల చేశారు.

క్రీడా దుస్తుల వితరణ

గోరంట్ల: పులేరు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రూ.11వేలు విలువ చేసే క్రీడా దుస్తులను విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నాగప్ప బుధవారం వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకారరావు, ప్రధానోపాధ్యాయుడు ఈశ్వరప్రసాద్, పాఠశాల కమిటీ చైర్మన్ మధుసూదనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

284 ఎకరాల్లో దెబ్బతిన్న వరి

చిలమత్తూరు: దేమకేతేపల్లి పంచాయతీ తమ్మినాయనపల్లిలో వరదలకు నీట మునిగిన వరి పంట పొలాలను ఏఓ శ్రీలత బుధవారం పరిశీలించారు. 284 ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి తుది నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఏఓ తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏ, వీఎస్ఏ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేత గుండెపోటుతో మృతి

పరిగి: బసవనపల్లి వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వెంకటరెడ్డి (69) గుండెపోటుతో మృతి చెందారు. ఈయన మృతిపై మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ విచారం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నేత మాలగుండ్ల రవీంద్ర బుధవారం బసవనపల్లికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, వెంకటరెడ్డి, విజయేంద్రరెడ్డి, మధుసూదన రెడ్డి, సంతోష్ తదితరులు ఉన్నారు.

అనారోగ్యంతో మరొకరు..

అమరాపురం: బుల్లేపల్లి వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతరాయప్ప (46) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఈయనకు భార్య ప్రేమక్క, కుమార్తె దివ్య, కుమారుడు గిరీష్ ఉన్నారు. విషయం తెలుసుకున్న ఉఏంపీటీసీ నరసింహూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివన్న బుల్లేపల్లికి వెళ్లి హనుమంతరాయప్ప మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట నాయకులు సన్నరంగప్ప, మూడ్లప్ప, శివకుమార్ నాయక్ ఉన్నారు.

ఆర్ఐ బదిలీ

సోమందేపల్లి: మండల రెవెన్యూ ఇన్స్‌స్పెక్టర్ బి లాల్ లేపాక్షికి బదిలీ అయినట్లు తహసీల్దార్ సురేష్ తెలిపారు. ఆయన స్థానం లో రొద్దం ఆర్ఐ షెక్షావలి సోమందేపల్లికు వచ్చారన్నారు. నూతన ఆర్ఐ గురువారం బాధ్యతలు చేపడుతారన్నారు.

ఆటోను ఢీకొన్న కారు

సోమందేపల్లి: అనంతపురం వైపు నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న కారు బుధవారం సోమందేపల్లిలోని వై జంక్షన్ వద్ద పాలసముద్రం వైపు వెళ్తున్న ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ ఈశ్వర్, అశోక్‌రెడ్డిలకు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా ఆటోను పక్కకు తొలగించారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మురళి తెలిపారు.

చెరువు నీటి వృథాపై చర్యలు

పరిగి: జిల్లాలోనే అతి పెద్ద చెరువుల్లో మూడవదిగా పేరుగాంచిన పరిగి చెరువుకు వరద నీరు భారీగా చేరుతుండటంతో రెవెన్యూ శాఖ అధికారులు ముందస్తు భద్రతా చర్యలను చేపట్టారు. ఇప్పటికే 50 శాతం నిండిన చెరువుకు త్వరలో మరువ పారడం ఖాయమని భావిస్తున్న తరుణంలో మరువ ప్రాంతంలో ఉన్న గేట్లకు కొత్త పలకలను అమర్చారు.తద్వారా మరువ పారే సమయంలో ఏదైనా విపత్కర పరిణామాలు చోటు చేసుకోకుండా ముందస్తుగా గేట్లను ఎత్తివేసి, చెరువు దిగువన ఉన్న ప్రజలకు సష్టం వాటిల్లకుండా చేయడానికి ఈ చర్య దోహదపడుతుందని తహసీల్దార్ సౌజన్య లక్ష్మి తెలిపారు.

ఓటీఎస్‌తో సంపూర్ణ గృహ హక్కు

పరిగి: ప్రభుత్వ సహకారంతో గతంలో నిర్మించుకున్న పేదల ఇళ్లకు సంపూర్ణ హక్కును కల్పించే వన్ టైం సెటిల్‌మెంట్ (ఓటీఎస్) సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సౌజన్యలక్ష్మి సూచించారు. బుధవారం పరిగి మండలంలో జరుగుతున్న ఓటీఎస్ ప్రక్రియను ఆమె పర్యవేక్షించారు. లబ్ధిదారులకు ఇంటిపై ఉన్న రుణాన్ని వన్‌టైం సెటిల్‌మెంటి ద్వారా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రభుత్వం అవకాశమిచ్చినట్లు పేర్కొన్నారు. శ్రీరంగరాజుపల్లిలో జరిగిన కార్యక్రమంలో వీఆర్వో రామకృష్ణ, సచివాలయ ఉద్యోగులు వివేక్‌నాయక్, వైష్ణవి, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేలతో సర్వ హక్కులు

లేపాక్షి: ఓటీఎస్ కింద రూ.10వేలు చెల్లిస్తే రుణవిముక్తి కలిగి ఇంటిపై సర్వహక్కులు లభిస్తాయని తహసీల్దార్ కె.బాబు పేర్కొన్నారు. బుధవారం లేపాక్షి సచివాలయాన్ని సందర్శించి, జగనన్న సంపూర్ణ గృహ హక్కు-ఓటీఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. సంపూర్ణ గృహ హక్కు పొందితే ఇంటిని విక్రయించడానికి, ఇతరులకు దానంగా ఇవ్వడానికి, అవసరమైనపుడు ఇంటిపై రుణం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు.

ఎంపీపీకి ఓటీఎస్ అంగీకారపత్రం

గోరంట్ల: పాలసముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల లబ్ధిదారులకు బుధవారం మండల ప్రత్యేక అధికారి రత్నం ఆధ్వర్యంలో ఓటీఎస్‌పై అవగాహన కల్పించారు. ఎంపీపీ ప్రమీల గతంలో ప్రభుత్వం నుంచి హౌసింగ్ స్కీం కింద రుణం పొందారు. ప్రస్తుతం ఓటీఎస్ ద్వారా రూ.10వేలు చెల్లించి అంగీకార పత్రం పొంది ఆదర్శంగా నిలిచారు. అనంతరం పాలసముద్రం ఉన్నత పాఠశాలలో ఎంపీపీ, మండల ప్రత్యేక అధికారి మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఎంపీపీ భర్త నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపై సర్వ హక్కులు

అగళి: ఓటీఎస్ కింద రూ.10 వేలు చెల్లించిన లబ్ధిదారులు సర్వ హక్కులతో ఇళ్లను అనుభవించుకోవచ్చని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఆర్ఐ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి గోపి పేర్కొన్నారు. బుధవారం ఇనగలూరు సచివాలయంలో 'జగనన్న సంపూర్ణ గృహ హక్కు పత్రం' పంపిణీ చేశారు. ఓటీఎస్‌పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఆర్వో డంకన్న, సర్వేయర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు గిరీశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇంటిపై సంపూర్ణ హక్కు పొందండి

మడకశిరరూరల్: ఆమిదాలగొంది గ్రామ సచివాయం పరిధిలోని లబ్ధిదారులకు బుధవారం జగనన్న సంపూర్ణ గృహ హక్కు-ఓటీఎస్‌పై సర్పంచ్ గీత, కార్యదర్శి మురళి అవగాహన కల్పించారు. అర్హత కలిగిన లబ్ధిదారులు రూ.10 వేలు చెల్లించి రుణ విముక్తి పత్రాలు పొందారు. కార్యక్రమంలో హౌసింగ్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

117 కుటుంబాలకు తక్షణసాయం అందజేత

హిందూపురం టౌన్: వరద బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, తహసీల్దార్ శ్రీనివాసులు, కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం చౌడేశ్వరీ కాలనీలోని వార్డు సచివాలయంలో 117 వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా రూ.2వేలను వారు అందజేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, కౌన్సిలర్ రామచంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, తహసీల్దార్, కమిషనర్

ముంపు బాధితులకు భోజన సదుపాయం

హిందూపురం: పట్టణంలోని సూరప్పకుంట చెరువు నిండటంతో ముంపునకు గురైన వరద బాధితులను మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు రూపా బుధవారం పరామర్శించారు. మదర్ థెరిస్సా పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న వారికి భోజన సదుపాయం కల్పించారు.

తాత్కాలిక రోడ్డు ఏర్పాటు

చిలమత్తూరు: జెడ్పీటీసీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ఎస్.ముద్దిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని తాత్కాలిక రహదారి వేయించి నిలబెట్టుకున్నారు. నరైన దారి లేకపోవడంతో వర్షాలు వచ్చినపుడు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇదే విషయాన్ని వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొస్తే ఎన్నికల తర్వాత రహదారి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ మేరకు జెడ్పీటీసీ అనూష మామ నాగరాజుయాదవ్ తాత్కాలికంగా రోడ్డుకు మట్టి తోలించి చదును చేయించారు.

రేపు కనకదాస జయంత్యుత్సవాలు

జయంత్యుత్సవాల కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

హిందూపురం టౌన్: అనంతపురంలోని గీతామందిరంలో ఈ నెల 26న భక్త కనకదాస జయంత్యుత్సవాలు నిర్వహిస్తున్నట్లు కురుబ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వశికేరి లింగమూర్తి, రాష్ట్ర కోశాధికారి చలపతి, జిల్లా అధ్యక్షుడు బోరంపల్లి ఆంజనేయులు తెలిపారు. బుధవారం హిందూపురంలో వారు మీడియాతో మాట్లాడారు. జయంత్యుత్సవాల్లో కురుబ ప్రజాప్రతినిధులను కూడా సన్మానించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కురుబలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కురుబలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. సంఘం అభివృద్ధికి త్వరలోనే గ్రామ, మండల స్థాయి కమిటీలతో పాటు విద్యార్థి, మహిళా, ఉద్యోగ సంఘ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం భక్త కనకదాస జయంత్యుత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు వశికేరి శివ, నాయకులు నాగేంద్ర, సోమశేఖర్, యువత నాయకులు కేశవ, కాటమయ్య, అశ్వర్థనారాయణ, అశ్వర్థ, పార్వతమ్మ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధుల నివారణపై 26న అవగాహన

మడకశిరరూరల్: వర్షాల నేపథ్యంలో ప్రబలే అంటువ్యాధుల నివారణపై ముందు జాగ్రత్తగా వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సబ్ యూనిట్ మలేరియా అధికారి కోదండరామిరెడ్డి తెలిపారు. 26న ఉదయం రొళ్ల పీహెచ్‌సీలో రొళ్ల, అగళి మండలాల వైద్య సిబ్బందికి, మధ్యాహ్నం మడకశిర నగర పంచాయతీ కార్యాలయంలో మడకశిర అర్బన్, నీలకంఠాపురం, కల్లుమర్రి, కదిరేపల్లి, గుండుమల, గుడిబండ, అమరాపురం, హేమావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఉంటుందన్నారు. సిబ్బంది అందరూ తప్పక హాజరు కావాలని కోరారు.

ఆక్రమణల తొలగింపు

హిందూపురం: మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, కాలువలను ఆక్రమించుకుని చేపట్టిన నిర్మాణాలను కమిషనర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అధికారులు బుధవారం తొలగించారు. రహమత్‌పురంలో సూరప్పకట్ట చెరువు వద్ద అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేశారు. పలువురు స్వతహాగా అక్రమ నిర్మాణాలను తొలగించుకున్నారు.

జెడ్పీటీసీ అనూషకు సన్మానం

చిలమత్తూరు: జెడ్పీటీసీ సభ్యురాలిగా గొల్ల అనూష, ఆమె మామ నాగరాజు యాదవ్‌లను మండల గొల్ల యాదవ సంఘం జేఏసీ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. అంధుబాటులో ఉంటూ ప్రజాసేవలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజు, ఉపాధ్యాయులు అలీముల్లా, గోపాల్‌రెడ్డి, రవికుమార్, నాగేంద్ర, సత్యప్రసాద్, సుందర్‌రాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

SECRETARY
GOWTHAMI FOUNDATION
Sri Nagar Colony, 1st Lane
Kurnool Road, ONGOLE-523 002
Prakasam Dist. Andhra Pradesh

FREE COACHING for AP EAPCET (Engineering) 2021-2022 FOR MINORITY STUDENTS

Free Coaching for AP EAPCET (Engineering) during 2021-2022 sponsored by Ministry of Minority Affairs, Government of India under Free Coaching and Allied Scheme for Minority Students belonging to Muslims, Christians, Sikhs, Buddhists, Jains & Parsis

Gowthami Coaching institute, Beside Suvarna Bharathi Jr. College, Netaji Nagar, Railway Road, Hindupur - 515201, Ananthapur district which is under Gowthami Foundation is offering free AP EAPCET (Engineering) 2021-2022 Coaching to Minority Students Whose annual Family income ceiling of Rs. 6 Lakhs. Total seats available 50 only. The coaching classes will commence from 10.12.2021 to 09.06.2022 with duration of 6 months (daily 4 Hours). During the coaching period (Non Residential) the students (Local/Outstation) will be paid Rs. 2500/-per month as stipend. Eligibility: In the academic year 2021-2022 students who are studying M.P.C. 2nd year Intermediate / students who passed intermediate with M.P.C. in the previous year are eligible.

Interested eligible candidates may apply by post or email gowthamifoundation@gmail.com with complete documents including Income certificate, Educational Qualification certificates, Aadhaar Card etc.. Application format is available at "www.gowthamifoundation.org/applications/". Applications may send on or before 06.12.2021 to Gowthami Coaching Institute, Beside Suvarna Bharathi' Jr. College, Netaji Nagar, Railway Road, Hindupur - 515201, Ananthapur District, A.P., Ph. No. 9866971364.

మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులకు AP EAPCET (Engineering) 2021-2022 ఎంట్రన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వబడును.

మినిస్ట్రీ ఆఫ్ మైనారిటీ అఫైర్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహాయంతో గౌతమి ఫౌండేషన్ వారి గౌతమి కోచింగ్ ఇనిస్టిట్యూట్, సువర్ణ భారతి జూనియర్ కళాశాల ప్రక్కన, నేతాజి నగర్, రైల్వేరోడ్, హిందూపూర్-515201, అనంతపురం జిల్లా నందు మైనారిటీ (ముస్లిం, క్రిష్టియన్, సిక్కు, బౌద్ధ, పార్శి మరియు జైన) విద్యార్థినీ, విద్యార్థులకు **AP EAPCET (Engineering)** 2021-2022 ఎంట్రన్స్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇవ్వబడును. మొత్తం సీట్ల సంఖ్య 50 మాత్రమే. విద్యార్థినీ, విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించరాదు. శిక్షణా తరగతులు తేది.10-12-2021 నుండి 09-06-2022 వరకు 6 నెలల కాలము రోజుకు 4 గం॥ చొప్పున జరుగును. శిక్షణా కాలంలో విద్యార్థినీ విద్యార్థులకు (స్థానిక/స్థానికేతరులకు) నెలకు రూ.2500/- చొప్పున స్టయిఫండ్ ఇవ్వబడుతుంది. ప్రస్తుతం యం.పి.సి. గ్రూపులో ఇంటర్మీడియట్ 2వ సం॥ చదువుచున్న విద్యార్థులు/గత సంవత్సరం ఇంటర్మీడియట్‌తో యం.పి.సి.తో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులు. ఆసక్తి కలిగిన వారు తేది. 06-12-2021లోపు "www.gowthamifoundation.org/applications/" నందు గల అప్లికేషన్‌ను పూర్తి చేసి gowthamifoundation@gmail.com లేదా గౌతమి కోచింగ్ ఇనిస్టిట్యూట్, సువర్ణ భారతి జూనియర్ కళాశాల ప్రక్కన, నేతాజి నగర్, రైల్వేరోడ్, హిందూపూర్-515201, అనంతపురం జిల్లా, ఆం.ప్ర. ఫోన్: 98669 71364 నందు అందజేయగలరు.

సంక్షిప్త సమాచారం

గదుల వేలంతో మున్సిపాలిటీకి ఆదాయం

హిందూపురం: కమర్షియల్ కాయగూరల మార్కెట్ గదుల వేలంతో మున్సిపాలిటీకి రూ.14,70,345 ఆదాయం చేకూరింది. కమిషనర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో కూరగాయల మార్కెట్ గదులకు వేలం పాట నిర్వహించారు. మొత్తం 27 గదులకు గుడ్‌విల్ రూపంలో రూ.52,53,655కు వేలం పాట నిర్వహించగా పోటీదారులు రూ.67,24,000కు పాడారు. కాగా గురువారం మార్కెట్‌లోని బ్లాక్ బీ, సీ గ్రౌండ్ ఫ్లోర్‌లోని 29 గదులకు వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

నియామక పత్రాల అందజేత

లేపాక్షి: అభి హెల్ప్‌లైన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అక్షర వెలుగు ప్రాజెక్ట్ కార్యక్రమంలో భాగంగా విలేజ్ కో ఆర్డినేటర్లుగా ఎంపికైన వారికి బుధవారం నియామక పత్రాలను అందజేశారు. నాయనిపల్లి క్రాస్ వద్ద ఉన్న ఆర్డీటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కో ఆర్డినేటర్ అశ్విని వీటిని అందజేసి, వారికి విధి నిర్వహణపై అవగాహన కల్పించారు.

టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక

గోరంట్ల: టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి పోటీలకు గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఈశ్వర్ ఎంపికైనట్లు హెచ్ఎం గోపాల్, పీడీ రామ్మోహన్ తెలిపారు. ఇటీవల జిల్లా టెన్నికాయింట్ అసోసియేషన్ నిర్వహించిన అండర్ 14 సబ్ జూనియర్ టెన్నికాయింట్ పోటీల్లో ఈశ్వర్ మూడవ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

రొద్దం: మండల స్థాయిలో ఈ నెల 23న జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో తురకలాపట్నం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి టెస్ట్‌కు ఎంపికైనట్లు హెచ్ఎం శివరాం బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. తెలుగు మీడియంలో స్పందన, అంకిత, అజయ్, ఇంగ్లిష్ మీడియంలో హారిక, హేమలత, చందన తదితర విద్యార్థులు ఈ నెల 28న జరిగే జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

అదనపు గదులు మంజూరు చేయండి

హిందూపురం టౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు అదనపు గదులు మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ తొమ్మిది గ్రూపుల్లో 600 మంది విద్యార్థినులు చదువుతున్నారని, 18 గదులు అవసరం కాగా తొమ్మిది మాత్రమే ఉన్నాయని అన్నారు. సరిపడునన్ని మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

రొళ్ల: గ్రామాల్లో ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఎంపీడీఓ శ్రీలక్ష్మీ తెలిపారు. బుధవారం పది పంచాయతీ కేంద్రాల్లో జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా పారిశుధ్యం మెరుగుపై సర్పంచుల అధ్యక్షతన ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు మట్లాడుతూ ప్రజలు ఇంటి ఆవరణంతో పాటు వ్యక్తిగత శుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. రక్షిత మంచినీటి ట్యాంకులు, కొళాయిల వద్ద మురికి నీళ్లు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీ